**పత్రికా ప్రకటన** తేది.29-01-2017.

## మహిళలను ఫోను ద్వారా వేధిస్తున్న యువకుని అరెస్టు

విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన ఫోనుకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి పదే పదే ఫోన్ చేసి అసభ్యపధజాలంతో తిడుతున్నాడు మరియు బెదిరిస్తున్నాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీసులు సదరు మహిళను ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన్నారు.

దర్యాప్తులో బాగంగా ఫోనుచేసి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నవారిపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఈ రోజు ది.29.01.2017న కృష్ణలంక పోలీసులు నిందితున్ని అదుపులోనికి తీసుకుని విచారించగా నిందితుడు సదరు ఫిర్యాదితో పాటు తూర్పుగోదావరికి చెందిన మరో ముగ్గరు మహిళలను ఫోన్‌లు చేసి వేదిస్తున్నట్లు తేలింది. వెంటనే అతన్ని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే... నిందితుడు తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ, సర్పవరానికి చెందిన పల్లిశేఖర్ అలియాస్ కళ్యాణ్ (23సం) ఇతను ఇంటర్ వరకు చదువుకున్నాడు. ఇతను ప్రస్తుతం సేల్స్‌బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో తనకు దొరికిన ఫోను తీసుకుని దానిని కొన్నిరోజుల పాటు తీయకుండా తరువాత దానిని తీసుకుని వాటిల్లో ఉన్న ఫోన్ నెంబర్లను ఆసరాగా చేసుకుని అందులోని మహిళలతో అసభ్యకరంగా మాట్లాడం మరియు వారిని వేధించడం చేస్తున్నాడు. ఎవ్వరైనా ఫోన్ తిరిగి చేస్తే వారి ఫోను ఎత్తకుండా ఉంచడం తరువాత సెల్ స్విచ్ ఆఫ్ చేయడం వంటివి చేస్తున్నాడు.

ఈ రోజున ది.29.01.2017న కృష్ణలంక పోలీసువారు నిందితున్ని అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్టు చేయడం జరిగింది.

గమనిక:- ప్రజలు ఎవ్వరైనా తమ ఫోన్లు గాని సిమ్‌లను గాని పోగొట్టుకుంటే వెంటనే వాటి నెంబర్లను బ్లాక్ చేయాలి.

---xx---